తదనంతరం వాశిరెడ్డి పద్మనాభునింగ్గారు తమ పంట్టులో దాఖలు చేస్కుని వారున్న వారితంమ్ముడయ్ని చంద్రమౌళిగారు, పెదరామలింగ్గప్ప గారు, నర్సంన్న గారు, చిన్న రామ లింగ్గంన్నగారు, అధికారం చేశ్ని మీదట జగ్గన్న గారి కొమారుడయ్ని రాజావాశిరెడ్డి వెంకట్టాద్రినాయనింగారు అధికారం చేస్తూ వుండే యడల సిద్ధార్తి నామ సంవ్వత్సరములో మజుకూరి మిరాశీదారుడయ్ని పాపరాజు గ్రామానికి తూర్పు పాశ్వ్యమంద్ధున ఆలయము కట్టి ఆంజ్జనేయస్వామి వార్ని ప్రతిష్ఠ చేశి పూజించ్చడానకు శ్రీ పెరుంబ్దూరా కేశవాచార్యులు అనే పాంచ్చరాత్రుని నిన్నయించ్చి వెంకట్టాద్రిరాయనింగారి తోటి చెప్పి నిత్యనైవేద్య దీపారాధనల్కు జరుగగలంద్ధులకు అరకుచ్చల యినాం భూమి యిప్పించినారు.

వాశిరెడ్డి వెంకట్టాద్రి నాయనింగ్గారి ప్రభుత్వం జర్గిన మీదట తత్పుత్రుడయ్ని జగన్నాధబాబు అధికారం చేస్తూ వుంన్నారు. పూర్వం నుంచ్చి యీ గ్రామన సూరేకారం చేస్తూ వుంట్టారు.